# సంగ్రహణాత్మక మదింపు – III (2014 -15)

## తరగతి : 3 –తెలుగు

విద్యార్థి పేరు : .......................................... సమయం: 2 .30 గంటలు

క్రమ సంఖ్య : .......................................... మార్కులు: 50

| విద్యా ప్రమాణాలు | వినడం మరియు మాట్లాడడం | చదవడం | రాయడం | సృజనాత్మకత | భాషాంశాలు | | మొత్త ం |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | పదజాలం | వ్యాకరణాంశాలు | |
| ప్రశ్నల సంఖ్య | | **10** | **8** | **2** | **5** | **5** | **30** |
| కేటాయించిన మార్కులు | 5 | 5 మౌఖిక 10 మా. | 15 మా.. | 5 మౌఖికం | 5 | 5 | 50 మార్కులు |
| పొందిన మార్కు లు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

## మౌఖిక పరీక్ష – నిర్వహణ – సూచనలు

- మౌఖిక పరీక్షకు 10 మార్కులు కేటాయించబడతాయి.
- వినడం, ఆలోచించి మాట్లాడడం, ప్రశంస సామర్థ్యాలను మౌఖిక పరీక్ష ద్వారా అంచనా వేయాలి. అలాగే ధారాళంగా చదవడం వ్యక్తపరచడాన్ని కూడా మౌఖికంగా అంచనా వేయాలి. దీనికి కూడా 5 మార్కులు కేటాయించాలి. మౌఖిక పరీక్షను రాత పరీక్షకు కొద్ది రోజుల ముందుగానే నిర్వహించుకొని పిల్లల ప్రగతిని నమోదు చేసుకోవాలి.
- రాత పరీక్ష – 40 మార్కులు

### 1. ధారాళంగా చదవడం – అర్థం చేసుకోవడం:

అ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి 5 మార్కులు

ఆయన పూర్తి పేరు మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధీ. ఆయన 1869 అక్టోబరు 2వ తేదిన గుజరాత్‌లోని పోర్ బందర్‌లో జన్మించారు. ఆయన తండ్రి కరమ్ చంద్ గాంధీ. తల్లి పుత్లీ భాయ్. తల్లి ప్రతీ రోజూ గాంధీ గారికి ఎంతో ప్రేమతో కథలు చెప్పేది. ఆయన ఎంతో ఆసక్తితో వినేవారు.

1 పై పేరా ఏపాఠం లోనిది?

2. గాంధీ గారి పూర్తి పేరు ఏమిటి?

3. పై పేరాలో ‘‘పుట్టారు’’ అనే పదానికి సమాన అర్థం ఇచ్చే పదాన్ని గుర్తించి రాయండి

4.‘‘పోర్ బందర్’’ ఏ రాష్ట్రంలో ఉన్నది?

5. గాంధీ గారి తల్లి పేరేమిటి?

ఆ) *మా ఆటలు* పాఠం ఆధారంగా కింది పదాలను జత చేసి వాక్యాలుగా రాయండి.

| | |
|---|---|
| 1. గోళీలతో | ఎగరేస్తాం |
| 2. చెట్లు చేమలు | గురిపెట్టేస్తాం |
| 3.కత్తి పడవలు | ఎక్కేస్తాం |
| 4. చంద్ర మండలం | చేసేస్తాం |
| 5.పతంగులను మేం | చుట్టేస్తాం. |

2. రాయడం (స్వీయ రచన) : 5 మార్కులు

అ) కింది వ్యాసరూప ప్రశ్నలలో ఏదైన ఒక దానికి 5 లేక 6 వాక్యాలలో సమాధానం రాయండి.

1. గాలిపటాన్ని మీరు ఎలా తయారు చేస్తారు రాయండి ? (లేదా)

2. పండగ రోజున మీరు , మీ ఇంట్లో వాళ్ళు ఏమేం చేస్తారు?

ఆ) కింది ప్రశ్నలలో ఏవైనా 5 పశ్నలకు 1లేదా 2 వాక్యాలలో సమాధానాలు రాయండి 10 మార్కులు

1. భీముడంత బలం నీకే ఉంటే ఏఏ మంచి పనులు చేస్తావు?

2. వానలు కురవడం, నదులు ప్రవహించడం అవసరం ఎందుకు?

3.ఎప్పటికి మరువనమ్మ మీ అందరి మమ కారం అని కుందేలు ఎందుకన్నది?

4.చదువు వల్ల కలిగే ప్రయోజనాలు ఏవి?

5.బుజ్జి మామిడి చెట్టుకు స్నేహితులు ఎవరు?

6.తినేముందు చేతులు, కాళ్ళు ఎందుకు కడుక్కోవాలి?

3. సృజనాత్మక వ్యక్తీకరణ : 5 మార్కులు

అ) కింది వానిలో ఏదేని ఒక ప్రశ్నకు సమాధానం రాయండి

1. అబ్బాయికీ, బాలుకీ మధ్య సంభాషణ ఊహించి రాయండి.

బాలు: మా ఇంటికి ఎలా వెళ్ళాలి?

అబ్బాయి: నువ్వు ఎక్కడి నుంచి వచ్చావు?

బాలు :

అబ్బాయి:

బాలు:

అబ్బాయి:

2. గాంధీ చిత్రం మీరూ గీయండి రంగులు వేయండి 3 వాక్యాలు రాయండి?



1.

2.

3.

4. పదజాలం: 5 మార్కులు

1. కింది వాక్యంలో గీత గీసిన పదం నకు వచనం మార్చి రాయండి?

పిల్లలు పాట పాడారు.

2. గీత గీసిన పదం యొక్క సమానార్థాన్ని బ్రాకెట్టులో రాయండి.

త్రాగే నీటిని వృథా చేయరాదు.

అ) ఆడుకోడం ఆ) పాడు కోవడం ఇ) అనవసరంగా వాడడం

(----------------------------------------)

3.ఈ వాక్యంలో దాగిఉన్న పదాలను గుర్తించి రాయండి

భాగహారంలో ‘నగ’ . –

4.కింది గీత గీసిన పదానికి వ్యతిరేకార్థంలో వాక్యం రాయండి

నేను పక్షిలా ఎగరగలను.

జ. నేను పక్షిలా ------------

5.కింది వరసలలో సంబంధంలేని పదాన్ని గుర్తించి దానికి ’ ◯ ‘ చుట్టండి.

వేప చెట్టు, తాటి చెట్టు, కొబ్బరి చెట్టు, ఈత చెట్టు.

5. వ్యాకరణాంశాలు. 5 మార్కులు

1. కింది పదాలలో ద్విత్వాక్షర పదానికి ‘ ◯’ చుట్టండి.

క్రికెట్, జామ, ముద్దబంతి, రాత్రి

2. కింది పదాలలో సంయుక్తాక్షర పదానికి ‘ ◯ ’ చుట్టండి

గచ్చునేల, పూల సజ్జ, చెట్టు, రమ్యజడ

3.కింది వాక్యములో క్రియాపదాన్ని గుర్తించండి.

తాతయ్య గుడికి వెళ్ళాడు.

4. కింది వాక్యములో నామవాచక పదాల కింద గీత గీయండి.

సీత, రాజు, రమ, బడికి వెళ్ళు చున్నారు.

5.వాక్యం చివర ఉండవలసిన గుర్తును ----------- అంటారు.